بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 31.07.2015 (Telugu)

**మీరు ధర్మబద్ధత, పవిత్రతను తమలో కల్పించుకొని, దుఆలు, దైవ ప్రస్తావన అలవాటు చేసుకొని, తహజ్జుద్, దురూద్‌ను క్రమం తప్పకుండా ఏర్పాటు చేసుకొనినచో అల్లాహ్ తఆలా మీకు దివ్య, నిజమైన స్వప్నములలో భాగము ప్రసాదించును, తన సువార్త వాణి, వాక్కుతో సత్కరించును.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 31.07.2015 తేదీన ఫ్రంక్‌ఫర్ట్ - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

కొద్ది రోజుల క్రితం ఒకరు ఒక చిన్న వీడియో చూపించిరి. ఒక ఆఫ్రికన్ మౌల్వీ పెద్ద వయస్కులకు పవిత్ర ఖుర్‌ఆన్ బోధించుచున్నాడు. చిన్న పొరపాటుపై కర్రతో కొట్టి కొట్టి వారిని తీవ్రముగా హింసించెను. దీని ఫలితముగా ప్రజలు పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము నుండి పారిపోవుదురు. అందుకే ముస్లిములలోని అరబ్బేతరులైన అధికులకు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించరాదు. పవిత్ర ఖుర్‌ఆన్ బోధించదలచినచో ఉత్సాహము, అనురాగము కలిగే విధముగా బోధించవలెను. ఇక్కడ నివాసముంటున్న ఒక జపానీ మహిళ నాతో భేటి అగుటకు వచ్చిరి. వారు గత కొద్ది కాలము క్రితము బైఅత్ చేసిరి. మూడు సంవత్సరాలలో మొత్తం పవిత్ర ఖుర్‌ఆన్‌ను ముగించినానని వారు చెప్పిరి. వారు కొంత వినిపించాలని కోరుచుండిరి. సరే వినిపించగలరని నేనంటిని. వారు ఆయతుల్ కుర్సీని ఎంత లీనమై పఠించిరనగా ఆశ్చర్యము కలుగును. పవిత్ర ఖుర్‌ఆన్‌తో ప్రేమ ఏర్పడి లీనమై చదువుటయే అసలు విషయము. కేవలము చూపుటకు మాత్రమే పఠకుల వలె స్వరాలను తీసి చదువుట ఉద్దేశము కాదు. రాగముతో చదవవలెనని అల్లాహ్ తఆలా ఆజ్ఞాపించెను. నిదానముగా ఎంత వరకు పదములను పఠించగలరో పఠించవలెను. అరబ్బుల వలె పదములను ఉచ్చరించుదామని మనమనినచో అది కష్టమే. అరబ్బులలో పుట్టి పెరిగితే తప్ప ప్రతి అరబ్బేతరుడు కొన్ని పదాలను ఉచ్చరించలేడు. అల్లాహ్ తఆలా శాసనమును ఆదరించుటయే అసలు విషయము. సాధ్యమైనంత వరకు సరిగ్గా ఉచ్చరించవలెను, కృషి చేయవలెను. కేవలము పఠకుడై, పోటీలలో పాల్గొనడంతో సరిపోదు. హజ్రత్ బిలాల్ రజియల్లాహు తఆలా అన్హు అష్హదు బదులు అస్హదు పలుకుట అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తకు ఎంత ప్రసన్నమో దానికి ఏ పఠకుడు, అరబ్ పోటీ పడలేడు.

నేను చెప్పినట్లు అధిక ముస్లిములకు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించరాదు. ఆఫ్రికాలో మన ముబల్లిఘీన్లు ప్రాథమిక స్థాయి నుండి పవిత్ర ఖుర్‌ఆన్ బోధించవలసిన అనేక సందర్భములు ఎదురగుచుండును. పవిత్ర ఖుర్‌ఆన్ బోధించేవారు పవిత్ర ఖుర్‌ఆన్ చదివే ఉత్సాహము కలిగే విధముగా బోధించవలెను. ఈ జాపానీ మహిళకు పవిత్ర ఖుర్‌ఆన్ బోధించడమే కాక పవిత్ర ఖుర్‌ఆన్ ప్రేమను కలిగించిన ఆ మహిళకు కూడ అల్లాహ్ తఆలా సత్ఫలితము నొసంగుగాక!

ఖారి (పఠకుడు) వలె పఠించుటయే అసలు విషయము కాదు. ఈ విధముగా అక్షరాలను ఉచ్చరించలేనిచో పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుటయే వదులుకుంటానని ఆలోచించకూడదు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుట అనివార్యము. దీనిని మెరుగుపరుచుకొనుటకు ప్రయత్నించవలెను. కేవలము కొన్ని విషయములను ఉచ్చరించలేనని భ్రమ

పడి పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుటను వదిలిపెట్టకూడదు. ప్రతి అహ్మదీ పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము వైపు దృష్టిసారించవలెను. ఎంత సవ్యముగా ఉచ్చరించగలరో అంత సవ్యముగా ఉచ్చరించుటకు ప్రయత్నించవలెను. అనంతరం దానిని మెరుగుపరుకొనుటకు కూడ ప్రయత్నించవలెను.

ఒక అరబ్బుడు ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో భేటి అగుటకు వచ్చెను. సంభాషణ మధ్యలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రెండు మూడు సార్లు జ్వాద్ అను పదమును ఉచ్చరించిరి. మీరు జ్వాద్ పలుకలేనప్పుడు మసీహ్ మౌవూద్ ఎలా కాగలరని అతడనెను. ఆ అరబ్బుడు ఎంతో హీనమైన చర్యకు పాల్పడెను. మేము జ్వాద్ ఉచ్చరించగలము, భారతీయులు దీనిని సరిగ్గా ఉచ్చరించలేరని అరబ్బులు స్వయముగా అందురు.

అరబ్ అహ్మదీయులు కూడ దీనిని దృష్టియందుంచుకోవలెను. అధికులకు తెలిసినను కొందరి స్వభావములలో గర్వము యుండును. ఇస్లాంలో ప్రతి జాతి హృదయమును జయించి, వారికి అల్లాహ్ తఆలా శాసనమును తెలుపుటయే కాక దానిని పఠించుటకు వారి హృదయములో ప్రేమానురాగము కూడ కల్పించవలెను. ప్రతి ఒక్కరి తీరు విభిన్నముగా యుండును. ప్రతి ఒక్కరు పవిత్ర ఖుర్‌ఆన్‌తో ప్రేమానురాగము వలన మంచిగా పఠించుటకు ప్రయత్నించును. ప్రయత్నించవలెను కూడ. నిశ్చముగా మంచి స్వరమును దృష్టియందుంచుకోవలెను. ఈ విషయములో నూతనంగా ముస్లిములు అయ్యేవారికి సరిగ్గా పఠించగలిగిన, సహాయము చేయగలిగిన వారు సహాయము చేయవలెను. కాని అపహాస్యము చేయు అనుమతి ఇవ్వజాలదు.

మన స్థితులను ఎలా చక్కదిద్దుకోవలెను, తమ విశ్వాసమును పెంపొందించుకోవలెను, అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకోవలెనో వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు జమాఅత్‌ను ఇట్లు ఉపదేశించుచు ఒక సందర్భమున ఇట్లనిరి. మీరు ధర్మబద్ధత, పవిత్రతను తమలో కల్పించుకొని, దుఆలు, దైవ ప్రస్తావన అలవాటు చేసుకొని, తహజ్జుద్, దురూద్‌ను క్రమం తప్పకుండా ఏర్పాటు చేసుకొనినచో అల్లాహ్ తఆలా మీకు దివ్య, నిజమైన స్వప్నములలో భాగము ప్రసాదించును, తన సువార్త వాణి, వాక్కుతో సత్కరించును. మానవుని ఉనికిపై ప్రత్యక్షమైనదే సజీవ మహిమ. నిస్సందేహముగా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం మహిమలు కూడ గొప్పవే. హజ్రత్ మూసా అలైహిస్సలాం మహిమలు కూడ అద్భుతమైనవే. హజ్రత్ ఈసా అలైహిస్సలాం మహిమలు కూడ గొప్పవే. కాని మానవుడు తన ఉనికిలో చూచిన మహిమయే గొప్పది. నేడు కూడ ప్రజలు దీనినే ప్రశ్నింతురు. కనుక ఇందుకు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనుట అనివార్యము. విశ్వాసము పెరుగుట, స్వీయ పరిశీలనను తెలుపుచు వారు హజ్రత్ సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్ గారిని ప్రస్తావించుచు ఇట్లనిరి. హజ్రత్ సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్ గారిని చూడగలరు. వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి, ఖాదియాన్‌లో కొంత కాలము విడిది చేసి తిరిగి కాబుల్ పోయినప్పుడు అక్కడి గవర్నర్ వారిని పిలిచి, పశ్చత్తాపము ప్రకటించమని అనెను. బదులుగా వారిట్లనిరి. నేను పశ్చత్తాపము ఎలా పడగలను. నేను ఖాదియాన్ నుండి బయలు దేరినప్పుడు నాకు బేడీలు పడినట్లు నేను దివ్యస్వప్నములో చూచితిని. ఈ మార్గములో నీవు బేడీలు తొడగవలసి యున్నదని అల్లాహ్ తఆలా అన్నప్పుడు ఆ బేడీలను తొలగించుటకు నేను ప్రయత్నింతునా? నా దేవుని మాట పూర్తి అగుటకు ఈ బేడీలు నా చేతులకు పడియుండవలెను. వారు స్వయముగా దివ్యస్వప్నము చూచినందున వారికి ఈ గట్టి నమ్మకము కలిగెను. ఒకరికి ఎంత అల్ప విద్యయున్నను అతడు స్వప్నము చూచినచో అధైర్యము వలన దానిని దాచిపెట్టవచ్చును. కాని తన అసత్య స్వప్నముపై అతనికి ఇంత కంటే ఎక్కువ నమ్మకముండును.

కనుక మానవుని విశ్వాసము గట్టిగా యున్నచో, అల్లాహ్ తఆలాతో సంబంధమున్నచో అతడు ప్రజలతో భయపడడు. ఇందుకు మరో ఉదాహరణ ఇచ్చుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

హ్రజత్ సూఫీ అహ్మద్ జాన్ గారు లుధ్యాన్వీ మహా పుణ్యులు. తమ కాలపు సత్పురుషులలో ఒకరు. మీరు జమ్మూ వచ్చి నా కొరకు దుఆ చేయగలరని ఒక సారి మహారాజా జమ్మూ వారికి ఆహ్వానము పంపెను. వారు తిరస్కరించి ఇట్లనిరి. మీరు దుఆ చేయించుకోదలచినచో నా వద్దకు ఇక్కడికి రాగలరు. నేనెందుకు నడిచి వత్తును.

వాస్తవానికి అల్లాహ్ తఆలాతో సంబంధమున్నచో ఎంత పెద్ద వ్యక్తి అయినను అతనితో మానవుడు భయపడడు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే ముందు ప్రజలకు వారి పట్ల ఎంత అభిమానముండెనో, ప్రకటన తర్వాత అది ఎటువంటి పరిస్థితిగా మారినదో ప్రస్తావించుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. బరాహీనె అహ్మదియ్య ఖ్యాతిని చూచి లక్షల మందికి వారి పట్ల అభిమానము గలదని మనము అనవచ్చును. కాని వారు ప్రకటన చేసినప్పుడు పెద్ద పెద్ద సత్యవంతులు వారిని ద్వేషించసాగిరి. విచారము మేము బంగారముగా భావించిన వ్యక్తి రాగిగా తేలినాడని అనేవారు. ఇటువంటి లక్షలాది మంది ఒక్క సారిగా అపోహకు గురైరి. తుదకు వారు బైఅత్ ప్రకటన చేసినప్పుడు కేవలము 40 మంది మాత్రమే బైఅత్ చేసిరి.

అవసరమున్నప్పుడు సేవ చేసినారు, కాని తరువాత చెడిపోయినారని నేడు నామమాత్రపు టీ.వీ. చానల్లు కూడ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుచున్నవి. వాస్తవానికి వీరు అంధకారమైన హృదయము గలవారు. అల్లాహ్ తఆలా ఎవరిని బంగారముగా చేసెనో అతన్ని వీరు రాగిగా భావించుచున్నారు. అల్లాహ్ తఆలా ఆచరణాత్మక సాక్ష్యమును చూసే బదులు వీరు తమ హృదయ అంధకారములలో మునిగిపోయిరి. అల్ప విద్య కలిగిన ముస్లిములను కూడ మార్గభ్రష్టులుగా చేయుచున్నారు. అల్లాహ్ తఆలా వీరికి తెలివి ప్రసాదించుగాక!

ఒక సారి దారుల్ బైఅత్ లుధ్యానా ప్రస్తావన వచ్చెను. క్రీ.శ.1931 ఒక అభిప్రాయ సమావేశములో హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రతినిధులతో ఇట్లనిరి. దారుల్ బైఅత్ లుధ్యానా విషయము చాలా ముఖ్యమైన విషయము. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీనిని ప్రత్యేకముగా ప్రస్తావించడమే కాక దజ్జాల్ హతమగు లుద్ ద్వారముగా లుధ్యానాను పేర్కొనిరి. శత్రువులు అంతమైన చోటయే దజ్జాల్ అంతమగును. బైఅత్ తీసుకొనుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖాదియాన్ నుండి పోయిరి. ఈ ప్రాంతము గురించి జమాఅత్‌లో ప్రత్యేక భావన ఏర్పడవలెను. బైఅత్ తీసుకోగలరని హ్రజత్ ఖలీఫా అవ్వల్ రజియల్లాహు అన్హు వారిని విన్నవించుకోగా ఇక్కడ బైఅత్ తీసుకోబడదని అనిరి. అనంతరం లుధ్యానాలో బైఅత్ తీసుకొనిరి. అక్కడి పీర్ అహ్మద్ జాన్ గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన కంటే ముందే మృతి చెందిరి. ఇంతకు ముందు తెలిపినట్లు వారి ప్రకటన కంటే ముందే వారిని విశ్వసించే అనుగ్రహము పొందినవారిలో వారుండిరి. వారు తమ మరణ సమయమున కుటుంబీకులందరిని సమావేశపరచి, హ్రజత్ మిర్జా గారు మసీహ్‌నని ప్రటింతురు, కనుక తప్పక విశ్వసించవలెనని ఉద్బోధించిరి. అందుకే ఆ కుటుంబీకులందరు విశ్వసించిరి.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ ప్రాంతపు ప్రత్యేక చిత్ర పటము సిద్ధము చేయదలచితిని. బైఅత్ తీసుకొనిన చోటును గుర్తించి ఒక స్మారకం ఏర్పాటు చేసి అక్కడ ఒక సభ నిర్వహించవలెను. 40 మందితో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అక్కడ బైఅత్ తీసుకొనిరి. వారందరి పేర్లు అక్కడ వ్రాయవలెను. హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము లుధ్యానా గృహము ఇప్పుడు జమాఅత్ అధీనములో గలదు. అక్కడ జమాఅత్ ఎంత వరకు ఆదేశాలను పాటించినది, ఇప్పుడక ఏమి జరుగుచున్నదో నా దగ్గర వివరాలు లేవు. తరువాత తెలియును. ఈ ప్రాంతమును స్మారకముగా తీర్చిదిద్దుటకు కృషి జరుగుచున్నది.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక అనుచరుని ప్రేమ, సంబంధమును ప్రస్తావించుచు

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మియా అబ్దుల్లాహ్ సనోరి రజియల్లాహు అన్‌హు కూడ ఇటువంటి ప్రేమనే కలిగి యుండిరి. ఒక సారి వారు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో భేటి అయిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వారితో ఒక పని తీసుకొనిచుండిరి. ఇంతలో మియా అబ్దుల్లాహ్ సనోరి రజియల్లాహు అన్‌హు సెలవు ముగిసినది. కనుక తిరిగి పోవుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అనుమతి కోరిరి. ఇంకా ఆగగలరని హుజూర్ అనిరి. కనుక వారు మరింత సెలవు కొరకు సెలవు పత్రము పంపిరి. కాని ఇంకా సెలవు లభించదని శాఖ నుండి సమాధానము వచ్చెను. ఈ విషయమును వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ప్రస్తావించిరి. అయినను ఇంకా ఆగగలరని అనిరి. నేనిప్పుడే రాలేనని వారు ఉత్తరము వ్రాసి పంపిరి. కావున ప్రభుత్వ శాఖ అయినందున అధికారులు dismiss చేసిరి. నాలుగు లేదా ఆరు నెలలు వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వద్ద యుండిరి. వారు తిరిగిపోయిన తర్వాత dismiss చేసిన అధికారికి dismiss చేసే అధికారము లేదని శాఖపరమైన ప్రశ్న తలెత్తినది. కనుక వారు తమ హెూదాను తిరిగి పొందడమే కాక ఖాదియాన్‌లో నివసించిన గత నెలల వేతనము కూడ పొందిరి.

ఇదే విధముగా మున్షీ జఫర్ అహ్మద్ రజియల్లాహు అన్‌హు గారి మరో ఉదాహరణ ఇచ్చుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. దీనిని మున్షీ జఫర్ అహ్మద్ గారి పదములలో నేను ప్రస్తావింతును. నేను ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందినప్పుడు నేను న్యాయస్థానములో పని చేసేవాడిని. వాజ్యములన్నిటిని మూసి వేసి ఖాదియాన్ పోయినాను. మూడవ రోజు తిరిగి పోవుటకు నేను అనుమతి కోరితిని. ఇంకా ఆగగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. తరువాత వారే అనుమతించుదురని నేను మరల అనదలచుకోలేదు. అటు వాజ్యములు నా గృహములో యున్నందున పని నిలిచిపోయినది. కఠిన ఉత్తరములు రావడం మొదలైనది. ఆ ఉత్తరముల గురించి నాకు ఆలోచనే వచ్చేది కాదు. మొత్తం మరచిపోయినాను. ఉత్తరములు వచ్చినను రానివ్వని అనుకున్నాను. హుజూర్ సహవాసములో ఎంతో ఆనందముతో లీనమైనందున ఉద్యోగము పోయే లేదా విచారణ ఎదుర్కొనే ఆలోచనే రాలేదు. తుదకు ఒక కఠినాతి కఠినమైన ఉత్తరము అక్కడి నుండి వచ్చినది. నేను ఆ ఉత్తరమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందు పెట్టినాను. వారు చదివి మేమిప్పుడు రాలేమని ఉత్తరము వ్రాయమనిరి. నేను అదే వాక్యమును వ్రాసితిని. దాని తరువాత మరో నెల గడిచినది. ఎన్ని రోజులు అయినవని ఒక రోజు అనిరి. అనంతరం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా లెక్కించ సాగిరి. ఇప్పుడు పోగలరని స్వయముగా వారనిరి. నేను వెళ్లిపోతిని. ఉద్యోగములో వుంచినారా, తొలగించినారా లేదా జరిమానా విధించినారా అని తెలుసుకొనుటకు కపూర్‌థల చేరుకొని లాల హర్‌చంద్ దాస్ న్యాయమూర్తి ఇంటికి వెళ్లితిని. న్యాయమూర్తి న్యాయస్థానములోనే ఉద్యోగము చేయుచుంటిని. వారింటికి పోయినప్పుడు మున్షీ గారు మిర్జా గారు రానివ్వలేదు కావచ్చునని న్యాయమూర్తి అనిరి. అవునని నేనంటిని. వారి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశము ముందు పాటించవలెనని న్యాయమూర్తి అనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మేము రాలేమని వ్రాయమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నప్పుడు నేను ఆ అక్షరములనే వ్రాసి న్యాయమూర్తికి పంపినానని మున్షీ గారు తెలిపినట్లు అతావుల్లాహ్ గారి కథనములో అధికముగా గలదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఇదొక పక్షము యుండెను. వీరు ఎటువంటి త్యాగములు సమర్పించిరనగా మనము పూర్వ పక్షముల ముందు తల దించుకోవలసిన అవసరము లేదు. మన జమాఅత్ మిత్రులలో ఎన్ని బలహీనతలు, లోపాలు యున్నను హజ్రత్ మూసా తమ అనుచరుల ఉదాహరణలను మన ముందు ప్రవేశపెట్టినప్పుడు మనము వారి ఎదుట ఈ పక్షపు ఉదాహరణలను ప్రవేశపెట్టవచ్చును. ఇదే విధముగా ఈసా అనుచరులు

ప్రళయ దినమున గొప్ప ఘనకార్యములను ప్రవేశపెట్టినప్పుడు మనము కూడ వారి ఎదుట ఈ అనుచరుల ఉదాహరణలు ప్రవేశపెట్టవచ్చును. ఇటువంటి వ్యక్తుల వల్లనే నా సమాజములో, మప్షీ సమాజములో ఎటువంటి తేడా యున్నదో నాకు తెలియదని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించిరి. అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు, ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు, ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్‌హు, అలీ రజియల్లాహు తఆలా అన్‌హు, ఇతర అనుచరుల వలె వీరు త్యాగములు సయర్పించిరి. అల్లాహ్ తఆలా మార్గములో అన్ని రకాల ఆపదలను భరించుటకు సిద్ధముగా యుండిరి. హ(జత్ ఖలీఫా అవ్వల్ రజియల్లాహు తఆలా అన్‌హునే చూడగలరు. అల్లాహ్ తఆలా స్వయముగా వారికి జమాఅత్‌లో ఒక గొప్ప స్థానము ప్రసాదించెను. అందుకే నేను వారి పేరును ప్రస్తావించలేదు. వారి త్యాగ ఉదాహరణలు కూడ చాలా ఆశ్చర్యకరమైనవి. వారు ఖాదియాన్ వచ్చినప్పుడు భేరలో వారి వైద్యము, ఆసుపత్రి నడుచుండెను. తిరిగి పోవుటకు అనుమతి కోరినప్పుడు ఏమి పోదురు ఒక్కడే వుండగలరని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో అనిరి. హ(జత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు స్వయముగా సామాగ్రి తెచ్చుకొనుటకు కూడ పోలేదు. మరొకరిని పంపి తమ సామాగ్రిని తెప్పించుకొనిరి. ఈ త్యాగముల వల్లనే అల్లాహ్ తఆలా ఆస్థానములో జమాఅత్‌నకు గొప్ప స్థానము కల్పించెను. ఈ స్థానమునే పొందుటకు జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి కృషి చేయవలెను. కేవలము తత్వజ్ఞాన విశ్వాసము మానవునికి ఎలాంటి ప్రయోజనము కలిగించలేదు. ప్రేమానురాగము కలిగియున్న విశ్వాసమే మానవునికి ప్రయోజనము కలిగించును. ఒక తత్వజ్ఞాని తన ప్రేమ పట్ల ఎన్ని ప్రకటనలు చేసినను వాదోపవాదము తప్ప ఏమియును యుండదు. ఎందుకనగా అతడు సత్యమును హృదయపూర్వకముగా చూడక, కేవలము వివేక దృష్టితో చూడును. కాని వివేకముతో కాక హృదయ కాంక్షతో చూసిన వ్యక్తి అల్లాహ్ తఆలా తరపున వచ్చిన సత్యమును, పుణ్యక్షేత్రములను గుర్తుపట్టును. అతన్ని ఏ వ్యక్తి మోసము చేయలేడు. కనుక తెలివి వైపున తత్వజ్ఞాన హస్తము ఉత్పన్నమగును. హృదయము తరపున ప్రేమ హస్తము లేచును. హృదయపూర్వక చూపుతో ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించి, దానిపై సదా నిలిచే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక! ఎల్లప్పుడు పుణ్యక్షేత్రాలను గుర్తించువారమగుదుము గాక! ఎప్పుడు షైతాన్ మనలను మోసము చేయకూడదు.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ ప్రభాకర్ తండ్రి చౌధ్రి నవాబ్ దీన్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి, వారి ప్రస్తావన చేసిరి. అల్లాహ్ కీర్తి శేశవుని స్థాయిని పెంచుగాక! వారి సంతానము కూడ ఖిలాఫత్‌తో సదా సత్సంబంధము కలిగియుండుటుగాక! ✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*

*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*

*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యిద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు వజ్రోత్సవము జరుపుకుంటున్నది.**

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................